తొర్రూరు(జే)లో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి

వివాహ వార్షికోత్సవ వేడుకలు

పాలకుర్తి/దేవరుప్పుల, మార్చి 12: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు–ఉషా దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను బుధవారం పాలకుర్తి మండలం తొర్రూరు(జే), దర్దేపల్లి, వావిలాలతోపాటు దేవరుప్పుల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయాచోట్ల కేక్ కట్ చేశారు. అనంతరం ఎర్రబెల్లికి పార్టీ శ్రేణులు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ తన పెళ్లి రోజు వేడుకలు ఘనంగా జరిపిన పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, గర్వందుల మల్లేశ్, ఇమ్మడి ప్రకాశ్, నాయిని మల్లారెడ్డి, గిరగాని సమ్మయ్య, పాలకుర్తి రాఘవరావు, జలగం ఆంజయ్య, గిరగాని నర్సయ్య, ఇంతల కృష్ణమూర్తి, ఘనపురం సురేశ్, మేరుగు పెద్దాపురం, గూడ రాఘవులు పాల్గొన్నారు. దేవరుప్పులలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, కొల్లూరు సోమయ్య, చింత రవి, ధరావత్ రాంసింగ్, బస్వ వెంకన్న, మైదం జోగేశ్వర్, వంగ అర్జున్, కుతాటి నర్సింహులు, కత్తుల సోమిరెడ్డి, నీలారపు వేణు, తిరుమలేష్, తోటకూరి కిష్టయ్య, నవీన్ నాయక్, మేకపోతుల నర్సింహ, కాముని నర్సింహస్వామి, అబ్బసాయిలు, అబ్బయ్య, చింత పరశురాములు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

పాలకుర్తి మండలం దర్దేపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముస్కు రాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. రాజు చిన్న వయస్సులో చనిపోవడం బాధాకరమన్నారు. కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దేవరుప్పులకు చెందిన మాజీ ఉపసర్పంచ్ తోటకూరి దశరథ తల్లి బుచ్చమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు.

విద్యార్థులకు ప్లేట్లు, వాటర్‌బాటిల్స్ అందజేత

బచ్చన్నపేట, మార్చి 12 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం రోటరీక్లబ్ ఆఫ్ మేకర్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్లేట్లు, వాటర్‌బాటిళ్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రోటరీ క్లబ్ సలహాదారులు డాక్టర్ ఆకుల శిరీష మాట్లాడుతూ రోటరీక్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీనాక్షిరెడ్డి, భరత్‌రెడ్డి, పృథ్వీరాజ్, రామచంద్రం, నర్సింహారెడ్డి, నిర్మల, రజిత, విజయలక్ష్మి, యాదగిరి పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ రాయితీని వినియోగించుకోవాలి : కలెక్టర్

రఘునాథపల్లి, మార్చి 12: ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాల్సిన వారు సకాలంలో ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి 25 శాతం రాయితీని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ అనధికార లేఔట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ఈ నెల 31లోగా రుసుము చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని వివరించారు. స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పన్ను ఎగవేత దారులపై రెవెన్యూ యాక్ట్ 1864ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

చట్టాలను అమలు చేయడంలో పాలకులు విఫలం

జఫర్‌గఢ్, మార్చి 12 : మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండీ షబానా అన్నారు. మండలంలోని తమ్మడపల్లి(జీ) లో బుధవారం ఐద్వా 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. జెండాను ఆవిష్కరించిన అనంతరం షబానా మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)1981 మార్చి 12 న చెన్నై నగరం లో ఏర్పడిందన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంలో సంఘం అగ్రభాగాన నిలిచిందని షబానా అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు రా పర్తి రజిత, నీలమ్మ, రాజ మ్మ, లక్ష్మీ, నాగలక్ష్మీ, పల్లె లక్ష్మీ, ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

కమర్షియల్ స్పేస్‌లు అమ్మకం

★ హనుమకొండలో కిరాయిలు వచ్చు 1650, 2500, 6000 Sft. కమర్షియల్ స్పేస్‌లు తక్కువకు అమ్మకానికి కలవు. వెంటనే సంప్ర: సెల్: 9348199922.
NTW-332339

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా శరత్

జఫర్‌గఢ్, మార్చి 12 : ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా తాటికాయల శరత్‌ను నియమించినట్లు కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య తెలిపారు. బుధవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని హిమ్మత్‌నగర్‌కు చెందిన శరత్ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాల్గొని దళితుల హక్కుల కోసం పోరాడాడని ఆయన తెలిపారు. శరత్ మాట్లాడుతూ జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

దేవరుప్పలలో వ్యక్తి ఆత్మహత్య

దేవరుప్పుల, మార్చి 12: మండల కేంద్రానికి చెందిన బాకి ఉప్పలయ్య(42) బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పలయ్య తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఇతడి మృతికి కారణాలు తెలియలేదని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జనగామ ఏరియా దవాఖానకు తరలించారు. కాగా మృతుడికి తల్లి, భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయలేదన్నారు.

సాగునీటి కోసం రైతుల తండ్లాట..

- ట్యాంకర్ల ద్వారా పొలాలకు తరలిస్తున్న రైతులు
- సర్కారు తీరుతో కష్టాలు

పొలంలోకి నీటిని తరలించేలా పైపు వేస్తున్న రైతు ఏదునూరి వీరన్న

లింగాలఘనపురం, మార్చి 12 : సాగు నీరందక ఎండిపోతున్న పొలాలను చూస్తూ రైతులు రోదిస్తున్నారు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన వరి పంటను దక్కించుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో సమృద్ధిగా సాగు నీరు అందడంతో వ్యవసాయం పండుగలా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దేవాదుల రిజర్వాయర్ల నుంచి సకాలంలో నీరు విడుదల చేయకపోవడంతో పలు గ్రామాల్లో వరి పొలాలు ఎండిపోతున్నాయి. జనగామ మండలంలోని చీటకోడూరు రిజర్వాయరు నుంచి నీటిని నెల్లుట్ల చెరువు గుండా వాగులోకి, ఇటు అశ్వరాయపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ల నుంచి నవాబుపేట రిజర్వాయర్‌లోకి నీటిని చేర్చకపోవడంతో చెరువులు ఎండిపోయాయి. బీఆర్ఎస్ హయాంలో వేసవిలోనూ నీరు విడుదల చేయడంతో చెరువులు అలుగుపోసేవి. కానీ ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం గోదావరి నది నుంచి దేవాదుల రిజర్వాయర్లకు సకాలంలో ఎత్తిపోయలేదు. దీంతో అశ్వరాయపల్లి, నవాబుపేట, స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్లలో సాధారణ నీటి మట్టం ఉండడంతో చెరువుల్లోకి నీళ్లను తరలించలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్ల నుంచి నీరు రావడం లేదు. దీంతో పొలాలకు నీరందక ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్నిచోట్ల రైతులు డీజిల్‌కు రూ.300 నుంచి రూ.400 చెల్లించి ట్యాంకర్ల ద్వారా నీటిని పొలాలకు తరలిస్తున్నారు. వ్యవసాయ బోరు బావి ఉన్న వ్యక్తికి రూ.200 నుంచి రూ.300 చెల్లించి సాగునీటిని సమకూర్చుకుంటున్నారు. కొందరు రైతులు పొలాలకు ప్రత్యేకంగా పైపు లు అమర్చి నీళ్లను అందిస్తూ వరిని దక్కించేందుకు యత్నిస్తున్నారు.

మడి మడికీ పైపులు అమర్చుతున్నా..
–ఏదునూరి వీరన్న, లింగాలఘనపురం

యాసంగిలో రెండెకరాలు పొలం సాగు చేశా. ఈసారి సాగునీరు లేక పొలం ఎండిపోతున్నది. మొదటి మడికి సరిగా నీళ్లు అందక పోవడంతో రెండో మడికి పారడం లేదు. గంటకోసారి 15 నిముషాల పాటు కరెంటు పోతున్నది. దీంతో మడి మడికీ ప్రత్యేకంగా పైపులు అమర్చి నీళ్లను పెడుతున్నా. ఈ సారి పంట దిగుబడి వస్తుందో లేదో తెలియడం లేదు.

బహుమతి అందుకుంటున్న రిత్విక్‌కుమార్

రిత్విక్‌కుమార్‌కు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి

లింగాలఘనపురం, మార్చి 12 : మండలంలోని కుందారం హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఐలోని రిత్విక్‌కుమార్‌కు యువ ఉత్సవ్–2025 సైన్స్ మేళాలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. బుధవారం జనగామలో జరిగిన కార్యక్రమంలో బహుమతిని అందించారు. రిత్విక్‌కుమార్‌ను హెచ్ఎం రవిశంకర్, గైడ్‌టీచర్ శ్రీనివాసాచారి అభినందించారు.

వైభవంగా బుగులు వేంకటేశ్వరుడి కల్యాణం

స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న దేవస్థాన చైర్మన్ శ్రీధర్‌రావు

చిల్పూరు, మార్చి 12 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి తిరుకల్యాణం బుధవారం ఘనంగా జరిగింది. స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి దంపతులు, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న, ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న సమర్పించారు. అర్చకులు వేదమంత్రాలతో మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కల్యాణం నిర్వహించారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈకార్యక్రమంలో అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, దేవస్థాన ధర్మకర్తలు రత్నాకర్‌రెడ్డి, రమేశ్, రాజశేఖర్, వెంకటరమణరెడ్డి–మహేందర్‌రెడ్డి, బిక్షపతి, తహసీల్దార్ సరస్వతి, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం సభ ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం సమీక్ష

సీఎం సభ ఏర్పాట్లపై సూచనలిస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 12 : ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్‌కు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ ఏర్పాట్లపై శివునిపల్లిలోని సభా స్థలాన్ని బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే శ్రీహరి పలు సూచనలు చేశారు. ప్రధాన సభా వేదిక ఎక్కడ ఉండాలి, హెలిప్యాడ్ ఎక్కడ ఏర్పాటు చేయాలి, శంకుస్థాపనకు సంబంధించిన శిలాఫలకాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీటింగ్ ఏర్పాటు ఎలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీలు భీం శర్మ, అంబటి నర్సయ్య, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

19న జనగామకు గీత కార్మికులు తరలిరావాలి

దేవరుప్పుల, మార్చి 12: జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలనే డిమాండ్‌తో ఈ నెల 19న గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షకు గీత కార్మికులు తరలిరావాలని గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీకాంత్ గౌడ్ కోరారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం చలో జనగామ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, గౌడ సంఘం నాయకులు బస్వ వెంకన్న, గొడిశాల మల్లేశ్, కారుపోతుల యాదగిరి, గొడిశాల యాకన్న పాల్గొన్నారు

ప్రశాంత్ రెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు

పెంబర్తిలో ఇఫ్తార్ విందు

జనగామ రూరల్, మార్చి12 : మండలంలోని పెంబర్తిలో ముస్లింలకు గ్రామానికి చెందిన యువ నాయకుడు ఆవుల ప్రశాంత్ రెడ్డి ఇఫ్తార్ విందు ఇచ్చారు. కులమతాలకు అతీతంగా ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం జామియా మసీదు కమిటీ అధ్వర్యంలో ప్రశాంత్‌రెడ్డిని ముస్లింలు సత్కరించారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండీ రజాక్, జహీర్, జాంగిర్, గౌస్ పాషా, అంజద్, అషు, సమీర్, హైమద్, ఆసిఫ్, సల్మాన్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

ధర్మాపురం, సోలిపురం పాఠశాలల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా స్వయంపాలన

దేవరుప్పుల, మార్చి 12: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ధర్మాపురం ప్రాథమిక పాఠశాల, అప్పిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, విద్యాశాఖ అధికారులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, లాల్‌మా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, నవీన్, నర్సింహానాయక్, తిరుపతిరెడ్డి, రమేశ్, సందీప్, సోమన్న పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండలంలోని సోలీపూర్ పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎంగా గాదెపాక రాజ్‌కుమార్, డీఈవోగా చిలువేరు హన్సిక, ఎంఈవోగా నందనబోయిన శ్రీనిధి వ్యవహరించారు. ఎంఈవో జానకీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకత స్వయంపాలనలో వెలుగు చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాము లు, ఉపాధ్యాయులు బానోత్ రవీందర్, వంగ సుజాత, మహాలక్ష్మి, ఆనూష, పద్మజ, పద్మావతి, సారంగపాణి, కార్తీక్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

జనగామ చౌరస్తా, మార్చి 12 : ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ థియరీ వార్షిక పరీక్షలు జిల్లాలో సజావుగా కొనసాగాయి. 6వ రోజు బుధవారం జిల్లాలోని 17 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన మ్యాథ్స్, బాటనీ, పొలిటికల్ సైన్స్ పేపర్–2 పరీక్షకు జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 4287 మంది హాజరుకావాల్సి ఉండగా, 4191 మంది విద్యార్థులు హాజరైనట్లు ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్, డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. మరో 96 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా హాజరు 98 శాతం నమోదైనట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరీక్షల తీరును ఇంటర్ పరీక్షల నిర్వహణ జిల్లా కమిటీ చైర్మెన్, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్ట్రైబ్ విధానం గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం తాగునీరు, టాయిలెట్స్, అత్యవసర వైద్య శిబిరం వంటి మౌళిక వసతుల గురించి ఆరా తీశారు. వేసవికాలం కావడంతో విద్యార్థులకు అవసరమైన ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్‌లు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. విద్యార్థులు ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా ఉండడానికే పరీక్ష కేంద్రం లోపలకి అనుమతించే సమయంలో క్షుణ్ణంగా విద్యార్థులను తనిఖీ చేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచీలు, ఇతర వస్తువులు పరీక్ష కేంద్రం లోపలికి తీసుకురాకుండా నివారించాలని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డీఐఈవో జితేందర్‌రెడ్డి, ఆర్డీవో గోపీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మిస్తాం

జనగామ రూరల్, మార్చి12 : గ్రామాల్లో వీధివీధినా సీసీ రోడ్లు నిర్మిస్తామని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దపహాడ్‌లో సీసీరోడ్డు పనులకు ఆయన భూమి పూజ చేశారు. శివరాజ్‌యాదవ్ మాట్లాడుతూ గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందుకు నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ గుండ శ్రీలత శ్రీధర్, మెరుగు బాలరాజు, నామాల శ్రీనివాస్, ప్రకాశ్ యాదవ్, జడల మల్లేశం, బిక్షపతి, కరుణాకర్ పాల్గొన్నారు.

వర్గీకరణ అమలయ్యే వరకు నియామకాలు చేపట్టొద్దు

జనగామలో దీక్షలకు సంఘీభావం ప్రకటిస్తున్న కుమార్

నర్మెటలో దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జనగామ చౌరస్తా, మార్చి 12 : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1, 2, 3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ఉద్యోగాల ఫలితాలను ప్రభుత్వం వెల్లడించడం సరికాదని నాయకుడు జేరిపోతుల కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుంటే మాదిగ, ఉప కులాలకు చెందిన వేలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర, జిల్లా నాయకులు బొట్ల మహేశ్, కిశోర్, రవీందర్, కుమార్, నగేశ్, మారయ్య, ప్రశాంత్, కుమార్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా నిరసన దీక్షలు

నర్మెట/లింగాలఘనపురం/రఘునాథపల్లి, మార్చి 12: ఎస్సీ వర్గీకరణ చట్టం అమల్లోకి వచ్చే వరకూ గ్రూప్ 1, 2, 3 నియామకాలను నిలిపివేయాలని ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు కంతి చరణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నర్మెటలో బుధవారం దీక్ష చేపట్టారు. చరణ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పూర్తి చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగ నియామక ఫలితాలను విడుదల చేస్తూ మాదిగ, మాదిగ ఉపకులాలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుంచు రాజు, కొంపెల్లి అంబేద్కర్, వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బిచ్చాల వంశీ, కళామండలి నియోజకవర్గ ఇన్‌చార్జి కంతి నర్సింగరావు, నాయకులు గడ్డం పరశురాములు, గజ్జెల్లి రాజు పాల్గొన్నారు. లింగాలఘనపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ చేపట్టిన నిరసన దీక్షలను సంఘం మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉపేందర్, తెలంగాణ రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏదునూరి వీరన్న ప్రారంభించారు. నాయకులు ప్యాట నరేశ్,రాగల్ల ఎల్లేశ్,గట్టగల్ల భిక్షపతి, బర్రె మల్లేశ్, మోత్కుపల్లి అంజయ్య, వేముల పవన్, ప్యాట సంతోష్, గడ్డం హరిప్రసాదు, గ్యార విగ్నేశ్ పాల్గొన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో చేపట్టిన దీక్షలో సంఘం నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రకారమే రాష్ట్రంలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు సుంచు సురేందర్, నాయకులు అరూరి దయాకర్, మచ్చ అశోక్, తూడి తిరుమలేశ్, జేరిపోతుల సతీశ్, రాకేశ్, ద్యావర భిక్షపతి, నకీర్త మల్లయ్య, పానుగంటి బాలనర్సయ్య పాల్గొన్నారు.

3ఎల్ కెనాల్‌కు నీరు విడుదల చేస్తాం

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 12 : మండలంలోని ఇప్పగూడేనికి 3ఎల్ కెనాల్ ద్వారా నాలుగైదు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. 'పారని కాలువలు.. ఎండుతున్న పంటలు' శీర్షికన ఈ నెల 9న 'నమస్తే తెలంగాణ'లో ప్రత్యేక కథనం వెలువడింది. దీనిపై స్పందించిన ఇరిగేషన్ ఏఈ సాయి తేజస్వి, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్ బుధవారం ఇప్పగూడెంలో 3ఎల్ కెనాల్‌ను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్‌లో నీటిమట్టం పెరగగానే నాలుగు లేదా ఐదు రోజుల్లో 3ఎల్ కెనాల్‌కు నీరు విడుదల చేస్తామని తెలిపారు. పంటల విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఇరిగేషన్ ఏఈ ఈ విషయంపై తమతో మాట్లాడినట్లు వివరించారు.

ఎంఎస్ఎఫ్ విద్యార్థుల అరెస్ట్ అప్రజాస్వామికం

దేవరుప్పుల, మార్చి 12: ఎస్సీ వర్గీకరణకు ముందే గ్రూప్స్ ఫలితాలను ప్రకటించడం వల్ల ఎస్సీ మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ప్రజాకవి, గాయకుడు మేడ సురేశ్ మహాజన్ అన్నారు. ఈ విషయమై ఉస్మానియా యూనివర్సిటీలో శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతియుత నిరాహార దీక్షకు పర్మిషన్ ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారని ఆయన విమర్శించారు.

ప్లాట్ల యజమానులు ఎల్ ఆర్ఎస్ చేయించుకోవాలి

దేవరుప్పుల, మార్చి 12: